



గృహ నిర్మాణ లబ్ధిదారురాలితో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

యజ్ఞంలా ఇళ్ల నిర్మాణాలు

◆ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు
◆ గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం ఓ యజ్ఞంలా భావించి పూర్తి చేస్తోందని గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు అనంతపురం జిల్లాలో మంత్రి పర్యటించారు. అనంతపురం రూరల్ మండలంలోని ఆలమూరు గ్రామ పరిధిలోని జగనన్న లేఅవుట్ జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశం జరిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ సిఎస్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్‌లోపాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ఎన్నికలూ లేని సమయంలో ప్రభుత్వం గడపగడపకూ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించే కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ-వార్డు స్థాయిలో వాలంటీరు వరకూ ప్రతి ఒక్కరూ వాళ్ల స్థాయిలో క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించేందుకు కషి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న 21 లక్షల ఇళ్ల కోసం నిర్మాణ వ్యయం రూ.40,000 కోట్లు, భూసేకరణ వ్యయం రూ.25,000 కోట్లు, జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పన వ్యయం 34,000 కోట్లు కలిపి దాదాపు లక్ష కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు.

ప్రత్యామ్నాయం చూడండి : ఎమ్మెల్యే అనంత

జగన్న కాలనీలకు సంబంధించి వసతులు సరిగా లేని ప్రాంతాల వారికి ప్రత్యామ్నాయం చూపాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కామారపల్లిలో ఇచ్చిన పట్టాల్లో భౌగోళిక కారణాల వల్ల ఇళ్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉందన్నారు. కొడిమి, ఉప్పర పల్లి గ్రామాల్లో కోర్టు కేసుల వల్ల ఇళ్ల నిర్మాణాలు జరగడం లేదన్నారు. ఇటువంటి చోట ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో పట్టాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ లేఅవుట్‌లలో నిర్మాణ వ్యయం ఖర్చు తగ్గించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ఇసుక డిపోలు కాలనీలకు దగ్గరగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామి రెడ్డి, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, వై.వెంకట్రామిరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, ఆహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహితీ పాల్గొన్నారు.



సదస్సు నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సిపిఎం రాయలసీమ ప్రాంత నాయకులు

పాలకుల నిర్లక్ష్యంతోనే సీమ వెనుకబాటు

◆ విభజన హామీలు అమలు చేయకుండా బిజెపి మోసం
◆ సిఎం జగన్ మోడీకి మోకరిల్లడం సిగ్గుచేటు ◆ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలి
◆ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి చూపాలి ◆ రాయలసీమ సదస్సులో సిపిఎం నేతలు

ప్రజాశక్తి-గుంతకల్లు

దశాబ్దాల పాటు పాలకుల నిర్లక్ష్యం వల్లనే రాయలసీమ అన్ని విధాలా వెనుకబాటుకు గురైందని సిపిఎం రాయలసీమ నేతలు పేర్కొన్నారు. "రాయలసీమ సమగ్రాభివద్ధి అవకాశాలు-ఆటంకాలు-పరిష్కారాలు" అనే అంశాలపై మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాలులో సదస్సు నిర్వహించారు. సిపిఎం గుంతకల్లు పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో రాయలసీమ జిల్లాలకు చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శులు, పార్టీ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు. సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాయలకాలంలో రతనాల సీమగా ఉన్న రాయలసీమ పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాళ్ల సీమగా మారిందని అన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా సీమకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని విధాలా మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీమకు అన్యాయం చేసిన ప్రధాని మోడీ వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోకరిల్లడం సిగ్గుచేటన్నారు. వర్షాభావం, సాగునీరు లేక రాయలసీమ జిల్లాల్లో వ్యవసాయం కుంటుబడిందన్నారు. సీమ వ్యాప్తంగా 25 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేయలేదని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరల లేక అన్నదాతలు అప్పులఊబిలో చిక్కుకుని చివరకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ జిల్లాల్లో కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ నుంచి నేటి వైసిపి వరకు ఎక్కువ శాతం మంది రాయలసీమ ప్రాంత సిఎంలు పాలన చేసిన సీమ అభివృద్ధికి ఒనగూరిన లాభం ఏమీ లేదన్నారు. నీటి ప్రాజెక్టులపైనా పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో తుంగభద్ర నీరు సక్రమంగా రావడం లేదన్నారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగ ప్రాజెక్టుల నీరు వస్తేనే సీమ అభివద్ధి సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన హామీలు ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని మండపడ్డారు. కడపస్టీల్ ప్లాంట్ పరిశ్రమ శంకుస్థాపనకే పరిమితం అయిందన్నారు. సీమజిల్లాల్లో అపారమైన ఖనిజ సంపద ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివక్ష వల్ల పరిశ్రమలు ఏర్పాటు కాలేదన్నారు. సమైఖ్య పోరాటాలుతోనే రాయలసీమ సమగ్రాభివద్ధి సాధ్యం కాగలదని అందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని తెలియజేశారు.

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శులు వి.రాంభూపాల్, ఎం.ఇంతియాజ్‌లు మాట్లాడుతూ రాయలసీమ అభివద్ధికి శ్రీబాగ్ ఒడంబడిక ఒప్పందం జరిగి 85 ఏళ్లు గడిచినా పాలకుల నిర్లక్ష్యం కారణంగా కరువు సీమగానే మిగిలి పోయిందన్నారు. ధైర్యంగా రైతులు పంటలు సాగు చేయడానికి నీరు, గిట్టుబాటు ధరలు ఉండాలన్నారు. యువతకు ఉపాధి కోసం పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. విద్య, వైద్యం నుంచి సామాజిక జీవనం వరకు అభివద్ధి జరిగినపుడే సమగ్రాభివద్ధి సాధ్యం అవుతుందన్నారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే పదేళ్లలో రాయలసీమ అభివద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వర్షాలు వచ్చాయని, దీంతో ప్రాజెక్టులు పూర్తిగా నిండాయన్నారు. అయినా ఆ నీటిని నిల్వ చేసుకోలేక 42 టిఎంసిల నీరు వధాగా సముద్రం పాలయ్యాయని తెలిపారు. నీటి నిల్వ సామర్థ్యం మేరకు ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగిఉంటే నీరు వృథా అయ్యేది కాదన్నారు. పాలకుల కుట్రల వల్లే రాయలసీమకు పరిశ్రమలు రాకుండా, యువతకు ఉపాధి దూరం అయ్యిందని దుయ్యబట్టారు. రాయలసీమ అభివద్ధి కోసం ప్రశ్నించేందుకు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా నాగరాజును నిలిపామని, పట్టభద్రులు అందరూ ఈయన గెలుపునకు కృషి చేసి సీమ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ కర్నూలు, అనంతపురం జిల్లాల్లో సకాలంలో సాగునీరు అందక ఉల్లి పంటలు ఎండిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోలేని ఆ ప్రాంత అసమర్ధ సీఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, కడప, తిరుపతి జిల్లా కార్యదర్శులు నాగేశ్వరరావు, రామ్మోహన్‌రెడ్డి, బి.నాగరాజు, పీడీఎఫ్ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ.నల్లప్ప, సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య, డి.శ్రీనివాసులు, గుంతకల్లు పట్టణ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, కసాపురం రమేష్, సాకే నాగరాజు, మారుతి ప్రసాద్, జగ్గలి రమేష్, రాము రాయల్, శ్రీశంకరానందగిరిస్వామి కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥రామకష్ణ నాయుడు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందే..

ప్రజాశక్తి-గార్లదిన్నె

సిపిఎస్ రద్దుకు తప్ప ప్రత్యామ్నాయ మార్గాలను అనుమతించేది లేదని సిపిఎస్ జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ లింగమయ్య స్పష్టం చేశారు. యుటిఎఫ్ సిపిఎస్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'సిపిఎస్ ఉద్యోగి చెంతకు యుటిఎఫ్' అనే కార్యక్రమంలో భాగంగా సిపిఎస్ ఉద్యోగులకు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులను ప్రభుత్వం ఏ విధంగా మోసం చేస్తోందనే అంశాలున వివరిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్‌ను రద్దు చేస్తామన్న సిఎం జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామంటున్న జిపిఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమన్నారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో సిపిఎస్‌ను రద్దు చేయడానికి యుటిఎఫ్‌తో కలిసి వచ్చే సంఘాలను కలుపుకుని ఐక్య ఉద్యమాలు చేస్తామని తెలిపారు. మనం చేసే పోరాటాలను చూసి ప్రభుత్వం భయపడుతూ.. మనల్ని భయపెడుతోందన్నారు. ఇందులో భాగంగానే నిర్బంధాలకు పాల్పడుతోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పోరాటం ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వీరేశ్వరాచారి, శివమూర్తి, సాయినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీసత్యసాయి కార్మికుల సమ్మె విజయవంతం



సమస్యల పరిష్కారంపై అధికారుల నుంచి ఒప్పంద హామీ పత్రాన్ని తీసుకుంటున్న సత్యసాయి కార్మికులు

◆ కలెక్టర్ చొరవతో లిఖితపూర్వక హామీ
◆ కృతజ్ఞతలు తెలిపిన సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు
◆ పనుల్లోకి వెళ్లిన కార్మికులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె విజయవంతం అయింది. 16 రోజుల రిలే దీక్షలు, 19 రోజుల పాటు సమ్మె ద్వారా చేసిన పోరాటాలు ఫలించాయి. కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, తాగునీటి బోర్డ్ ఛైర్మన్ ఎస్.నాగలక్ష్మి ప్రత్యేక చొరవ చూపడంతో అగ్రిమెంట్ రూపంలో ఎప్పటిలోగా సమస్యలు పరిష్కరిస్తారన్న దానిని స్పష్టంగా పొందుపరిచారు. దీనికి కార్మికులు సమ్మతిస్తూ సమ్మెను మంగళవారం విరమించారు. అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్‌కాలనీలో శ్రీసత్యసాయి తాగునీటి బోర్డ్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సిఐటియు నాయకులు, శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికులతో మంగళవారం ఉదయం చర్చలు నిర్వహించారు. ఇందులో పలు అంశాలు, డిమాండ్లను కార్మికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 'మృతిచెందిన, ఉద్యోగవిరమణ, రాజీనామా చేసిన కార్మికులకు జనవరి 2023 లోగా, మిగిలిన కార్మికులందరికీ మార్చి 2023లోగా చెల్లించాలి. మార్చిలోగా చెల్లించకపోతే 1998 ఏప్రిల్ నుంచి సర్వీస్ కంటిన్యూ చేస్తూ ఎప్పుడు ఉద్యోగ విరమణ అయినా, మరణించినా, డ్యూటీ నుంచి వైదొలగిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లిస్తాం. ఎల్అండ్‌టి కంపెనీ వారు చెల్లిస్తున్న బోనస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ జూలై 2021 నుంచి యథాతథంగా కొనసాగించి చెల్లించాలి. వేతనాలు పెరకగ 11 సంవత్సరాల నుంచి పని చేస్తున్న 572 మంది కార్మికులందరికీ ఏప్రిల్ నుంచి పెంచి తక్షణమే అమలు చేయాలి. రెండు నెలల బకాయి వేతనాలు వారంలోగా చెల్లించాలి. ప్రతి నెలా 5వ తేదీలోగా వేతనాలు చెల్లింపులు జరగాలి. కార్మికులకు బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఉద్యోగవిరమణ, మరణించిన, అనారోగ్య కారణాల రిత్యా విధులు మానేసిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. సమ్మె కాలాన్ని సెలవుతో కూడిన దినంగా ప్రకటించాలి. కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలు ఉండకూడదు'. తదితర అంశాలపై బోర్డు అధికారులు, శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ నాయకుల మధ్య చర్చలు జరిగాయి. ఈ డిమాండ్లు అన్నింటికీ సమ్మతిస్తూ అధికారులు అగ్రిమెంట్‌ను రాసుకున్నారు. దీంతో కార్మికులు సాయంత్రం 6 గంటలకు సమ్మెను విరమించి పనుల్లోకి వెళ్లారు.

అధికారులకు కృతజ్ఞతలు : ఓబులు

కార్మికుల సమస్యల పరిష్కారంపై స్పందించిన అధికారులకు సత్యసాయి కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన కలెక్టర్ చూపిన చొరవకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ హసన్‌బాషా, డిఇఇ రామారావు, ఇతర అధికారులు కూడా సానుకూలంగా కార్మికుల వైపు ఆలోచించి పరిష్కారానికి అంగీరించి భరోసా ఇవ్వడం అభినందనీయం అన్నారు. సమ్మెకు మద్దతు ఇచ్చిన విద్యార్థి, రైతు, కార్మిక, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, మేధావులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ సంఘాలు, కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి శ్రీరాములు, మక్బుల్‌బాషా పాల్గొన్నారు.

పేదల గుండెల్లో సిఎం జగనన్న

మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఇంటింటకీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సిఎం జగన్ పేదల గుండెల్లో సుస్థిర స్థానం సాధించారని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శంకరప్పతోట కాలనీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ బిక్కి నాగలక్ష్మి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫణీంద్ర, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

'ముద్దచర్మం' పరిశీలనకు నిపుణుల బృందం

◆ నేడు పలు ప్రాంతాల్లో పర్యటనలు ◆ ప్రతి గ్రామంలో జబ్బుబారిన 5 నుంచి 25 పశువులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూగజీవలను 'ముద్ద చర్మం' (లంపీ స్కిన్) జబ్బు మింగేస్తోంది. ప్రతి గ్రామంలోనూ ఈ వ్యాధి బారినపడిన పశువులు పడ్డాయి. ఇంత పెద్దఎత్తున పశువుల్లో ఈ రకమైన జబ్బు వ్యాపించడం ఇటీవలి కాలంలో ఇదే ప్రథమం. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా పశుపోషణ ప్రధానంగా ఉంది. పాడి అధికంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉంది. వ్యవసాయంలో వస్తున్న నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నది పశుపోషణే. ఇప్పుడు దీనికి ముద్ద చర్మం మూలంగా పెద్ద నష్టం వాటిల్లుతోంది. దీని నివారణ కూడా ఏ రకంగా అన్నది అంతుచిక్కకుండా ఉండటం ఆందోళన కలిగిస్తున్న అంశం.



నేడు నిపుణుల బృందం జిల్లాకు రాక

ముద్దచర్మం వ్యాధిని పరిశీలించే నిమిత్తం ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ నుంచి శాస్త్రవేత్తల బృందాన్ని జిల్లాకు పంపుతోంది. ఈ బృందం బుధవారం నాడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనుంది. బుక్కరాయసముద్రం మండలంలోని కేంద్రీయ ఆరుబయలు కారాగారం, పెద్దపప్పురులోనూ పర్యటించి పరిస్థితిని అంచనా వేయనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పుడు ఈ జబ్బు భారిన పశువులు పడుతున్నాయి. ఇందులో చాలా వరకు చనిపోతున్నాయి. వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతున్న ఈ జబ్బు నివారణ కూడా కష్ట సాధ్యంగానే మారుతుండటంతో ఏమి చేయాలన్నది పశు వైద్యులకు సైతం అంతుబట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం సూచించిన ప్రకారం 'గోట్ ఫాక్స్' వ్యాక్సిన్‌ను ఈ పశువులకు ఇస్తున్నా పెద్దగా ఫలితం ఉండటం లేదు. కొత్తగా వచ్చిన ఈ వైరస్‌ను నిలువరించడం కష్టసాధ్యమే అవుతోంది. దీని నివారణపై దృష్టి సారించడంలో భాగంగా నేడు నిపుణుల బృందం జిల్లాకు రానుంది.

ప్రతి గ్రామంలోనూ వ్యాధిబారినపడ్డ పశువులు

అధికారుల అంచనా ప్రకారం ప్రతి గ్రామంలోనూ 5 నుంచి 25 పశువులు దీని బారినపడినట్టుగా గుర్తించారు. అనంతపురం జిల్లాలోనే 2.1 లక్షల పశువులున్నాయి. వీటిల్లో అత్యధికం దీని బారినపడ్డాయి. ఇప్పటి వరకు అధికారికంగా నమోదయిన కేసుల వరకు చూస్తే 57 కేసులు అనంతపురం జిల్లాలో నమోదవగా 13 చనిపోయినట్టు రికార్డు అయ్యాయి. ఇక సత్యసాయి జిల్లాలో 25 కేసులు నమోదయ్యాయి. ఇందులో 15 మృత్యువాతపడ్డాయి. ఈ రకంగా ఈ వ్యాధి బారినపడి అత్యధికంగా ఇబ్బంద పడుతున్న రకం చూస్తే ఒంగోలు జాతి రకం పశువుల్లో జబ్బు తీవ్రత అధికంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ జబ్బుకు ఇప్పటికి నిర్ధిష్టమైన మందుల్లేవీ లేనట్టు తెలుస్తోంది. నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుందన్నది నిపుణుల పరిశీలించాక ఏదైనా సలహాలు, సూచనలిస్తారా అన్నది చూడాల్సి ఉంది.

ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థలను పరిరక్షించాలి

నేడు కళాశాల ముట్టడి

ఐక్య విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అక్రమాలకు పాల్పడుతున్న యాజమాన్యాన్ని తొలగించి ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థలను పరిరక్షించాలని ఐక్య విద్యార్థి, యువజన సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు నేడు ఎస్ఎస్‌బిఎన్ కళాశాలను ముట్టడిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉపాధ్యాయ భవన్‌లో ఐక్య విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో జరిగిన స్కాలర్ షిప్ అక్రమాలపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం తీవ్రమైన అంశంగా పరిగణించి రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని నేడు ఎస్ఎస్‌బిఎన్ కళాశాలను ముట్టడిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్రయాదవ్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుత్తా ధనుంజయ నాయుడు, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృధ్వీ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి.సురేష్, తెలుగు యువత పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాల హరికృష్ణ యాదవ్, ఎపిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర, అనంత హక్కుల వేదిక సోమర రాహుల్, జెఎసి నాయకులు మారుతీ, రవి, చరణ్, కమల్, అశోక్, రిషి, మధు, ఉపేంద్ర, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న ఐక్యవిద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

ప్రత్యేక విద్యుత్ లోక్అదాలత్

గార్లదిన్నె : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించినట్లు డిఇ గోపి, ఎడిఇ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గార్లదిన్నె, శింగనమల, ఆత్మకూరు, కూడేరు మండలాల్లో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక అదాలత్ నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ఎదుర్కొంటున్న సమస్యలను అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల, ఆత్మకూరు, కూడేరు మండలాల ఎఇలు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్‌ని విమర్శించే అర్హత 'విశ్వ'కు లేదు

ఉరవకొండ : నిత్యం పేదల సమస్యల పరిష్కారం, అన్యాయాలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌ని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికి లేదని జనసేన జిల్లా కార్యదర్శి గౌతంకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు ఇల్లు నిర్మించుకోవడానికి అనువైన ప్రదేశంలో స్థలాలు ఇవ్వకుండా వైసిపి నాయకుల భూములు ఎక్కడున్నాయో వాటిని మాత్రమే కొనుగోలు చేయించి స్థలాలు ఇవ్వడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు పవన్‌కళ్యాణ్‌ని, జనసేన పార్టీని విమర్శించడం మాని పేదల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, విడపనకల్లు అధ్యక్షుడు తలారి గోపాల్, కేశవ, సుధీర్, వజ్రకరూరు మండల అధ్యక్షులు కేశవ, నాయకులు దేవేంద్ర, రాజేష్, అబ్దుల్, రాంబాబు, రాజు, రమేష్, మునికుమార్, రమేష్, సురేష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు పట్టా మామూలు ఇవ్వాల్సిందే..

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్



కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న హమాలీలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలోని హమాలీలకు యథావిధిగా పట్టా మామూలు ఇవ్వాల్సిందేనని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముర్తుజా డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో హమాలీలు ముట్టడించారు. అయితే పోలీసులు అడ్డుకోవడంతో కార్యాలయం వద్ద బైటాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి హమాలీలు తమ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో కొన్నేళ్లుగా కూలీ రేట్లతోపాటు, పట్టా మామూలు ఇస్తున్నారన్నారు. అలాకాదని శ్రమ జీవుల పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. అనంతరంకార్మిక శాఖ జిల్లా ఉప కమిషనర్ రఘునందన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌కాలనీ ఉప సర్పంచ్ మసూద్, సిఐటియు నగర అధ్యక్షులు బాబు, హమాలీ యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, సుబహాన్, కిష్ట, రామాంజినేయులు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బంగి శివ

ప్రజాశక్తి-రాయదుర్గం

ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాఠ్యపుస్తకాలు సరఫరా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బంగి శివ డిమాండ్ చేశారు. మంగళవారం రాయదుర్గంలోని ఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ తరగతులు ప్రారంభమై దాదాపుగా ఐదు నెలలు కావొచ్చినా ఇప్పటిదాకా పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం దురదష్టకరమన్నారు. ప్రభుత్వం విద్యారంగంలో సమూలమైన మార్పులు తెస్తామని చెబుతూ ప్రచారాలు చేస్తూ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండటం విడ్డూరమన్నారు. పరీక్షలు కూడా దగ్గరపడడంతో విద్యార్థుల్లో మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను వెంటనే ఇవ్వాల, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకుని పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా. ఎన్ వంశీ, గౌతమ్, ఉపాధ్యక్షులుగా ఫణికుమార్, వంశీ, సహాయ కార్యదర్శి, వసంత్ కుమార్, ఈరేష్, భరత్ కుమార్‌ను ఎన్నుకొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు జబీ, రెహమాన్, రోషన్‌కుమార్, సింహాద్రి, షణ్ముఖ, విశాఖ గౌతమ్, ఎర్రిస్వామి, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి వైద్యులు అవసరం

'తెల్ల కోటు' ఉత్సవంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ నీరజ

ప్రజాశక్తి-అనంతపురం

సమాజానికి మానవత్వం ఉన్న వైద్యులు ఎంతో అవసరమని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మైరెడ్డి నీరజ సూచించారు. మంగళవారం అనంత ప్రభుత్వ వైద్య కళాశాల సెంట్రల్ హాల్లో 2022వ బ్యాచ్ నూతన మెడికోలకు వైద్య విద్య పరిచయ కార్యక్రమం, తెల్లకోటు ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ కావాలన్న మీ కలను ఎలా నిజం చేసుకున్నారో, డాక్టర్లే మా ప్రాణాలు కాపాడుతారని కలలుకుంటున్న ప్రజల కోరికలను నెరవేర్చే దిశగా మీ వైద్య విద్య ఉండాలన్నారు. మంచి సంస్కారంతో, సీనియర్ ఉపాధ్యాయుల సలహాలు, సీనియర్ మెడికోల సలహాలను తీసుకుని అనంతపురం గర్వపడే విధంగా వైద్య విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన మెడికోలకు తెల్లకోటు అందించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ కెఎల్ సుబ్రహ్మణ్యం, అకడమిక్ వైస్ ప్రిన్సిపళ్లు ఆరేపల్లి శ్రీదేవి, షారోన్ సోనియా, వార్డెన్లు డాక్టర్ శారద, డాక్టర్ సరోజ, డాక్టర్ అబ్దుల్ మజీద్, డాక్టర్ శ్రీనివాసరావు, వైద్యులు డాక్టర్ మీనిగ శైలజ, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ దుర్గ, డాక్టర్ నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు పింఛన్ ఇవ్వాలి

కెవిపిఎస్ జిల్లా సభ్యుడు వెంకటేష్

శింగనమల : అర్హులైన డప్పు కళాకారులందరికీ పింఛన్ ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా సభ్యుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో కెవిపిఎస్ 3వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్నా దళితులు అభివృద్ధి చెందలేదన్నారు. ఇప్పటికీ దళితులకు శ్మశానాలు లేకపోవడం బాధాకరమన్నారు. అలాగే దళిత కాలనీల్లో రోడ్డు, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు లేవన్నారు. అలాగే దళితులపై దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లేవన్నారు. అలాగే డప్పు కళాకారుల పెన్షన్, ఇవ్వాలని, డప్పు, డ్రస్, గజ్జలు ఇవ్వలేదన్నారు. భూమిలేని కుటుంబాలకి ఒక్కొక్కరికి ఐదెకరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల డప్పు కళాకారుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు రాజా, మండల కార్యదర్శి మేకల పెద్దన్న, అధ్యక్షులు బేల్దారి పెద్దన్న, సహాయ అధ్యక్షులు శంకర, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, లక్ష్మీపతి, ఎం.పెద్దన్న, టి.కృష్ణమూర్తి, మారెప్ప, లక్ష్మీనారాయణ, కుళ్లాయప్ప, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన పోస్టలర్లను మంగళవారం నగరంలోని లిటిల్‌ఫ్లవర్ పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి మాట్లాడుతూ ఈనెల 19, 20వ తేదీల్లో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్సవాల్లో జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు, ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిరసం ముఖ్య సలహాదారులు, ప్రముఖ కవి కంబదూరి షేక్ నబీరసూల్ మాట్లాడుతూ విజయవాడలో వందలాది మంది కవులు, రచయితలు, కళాకారుల వేదికగా జరుగుతున్న ఉత్సవాలు యువ కవులకు మంచి ప్రోత్సాహన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ అధినేత సురగౌని ఆంజనేయులు గౌడ్, అనంత సాహితీ ప్రస్థానం అధ్యక్షులు గంగిరెడ్డి అశ్వర్థరెడ్డి, తెలుగు వెలుగు సేవా సంస్థ కార్యదర్శులు కె.అల్తాఫ్, మస్తానప్ప, కవులు ఎం.కొండప్ప, శ్రీనివాసులు, కల్లమడి శ్రీలక్ష్మీ శ్యామ్, కోటి మల్లేష్, పూజారి ఈరన్న, నూర్ బాషా, హాజీబాషా, మోషన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాకు వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌ను రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామల అనిల్‌కుమార్‌గౌడ్ మంగళవారం నగరంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానివచారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, సూరిబాబు, జగదీష్, లోకేష్, వెంకట్‌రాముడు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలో పోలీస్‌స్టేషన్ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ పనులను ఎంపిపి చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు పర్యవేక్షించారు. నాణ్యతతో రోడ్డు నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, మాజీ ఎంపిపి ఏసీ ఎర్రిస్వామి, రాష్ట్ర డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేశులు, కో ఆప్షన్ సభ్యులు సలీం, వైసిపి నాయకులు ఓబన్న, బసవరాజు, మల్లికార్జున, అంజి, వార్డు సభ్యులు ప్రభాకర్, నాయకులు బ్యాళ్ల ప్రసాద్, సలీం, పంచాయతీరాజ్ ఇంజినీర్ మధు భూషణ్, తదితరులు పాల్గొన్నారు.



ఆదిరెడ్డికి నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు

కామ్రేడ్ తరిమెల ఆదిరెడ్డికి నివాళి

శింగనమల : ప్రజా పోరాటాల్లో కామ్రేడ్ తరిమెల ఆదిరెడ్డి చేసిన కృషి ఎనలేనిదని సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు కొనియాడారు. ఈమేరకు ఆదిరెడ్డి మంగళవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న జి.ఓబులు తరిమెలకు చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన ఆదిరెడ్డి మృతి తీరని లోటన్నారు. ముఖ్యంగా ప్రజా పోరాటాలకు నష్టం చేకూరిందన్నారు. ప్రజా ఉద్యమాలకు సహకరిస్తూ పోరాట ఉద్యమ నాయకులన ప్రోత్సహిస్తుండే వారన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్, రమణారెడ్డి, ప్రశాంత్‌బాబు, గంపమల్లయ్య, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

పెద్దపప్పూరు : సేంద్రీయ ఎరువుల వాడకంపై మండల పరిధిలోని దేవునిఉప్పలపాడు ఆర్‌బికెలో ఉద్యానవన అధికారిణి మాధవి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల ఎరువు, ఆముదం పిండి, వేప పిండి, కానుగ వంటి వాటిని పచ్చి రొట్టెగా చేసి పంటలకు వాడాలన్నారు. అలాగే జీలుగ, జెనుము, పిల్లి పెసరను ఎకరాకు 6 నుంచి 8 కిలోల చొప్పున వెదజల్లి 50 రోజుల తర్వాత దుక్కుల చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని ఉప్పలపాడు ఆర్‌బిఐ అధికారి హరినాథ్‌రెడ్డి, రైతులు రవిప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అశ్వర్థ నారాయణస్వామిని దర్శించుకున్న గుత్తి జడ్జి

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని అశ్వర్థ నారాయణస్వామి, భవానీ భీమలింగేశ్వరస్వామిని గుత్తి సివిల్ జడ్జి తేజావతి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ఇఓ సుబ్రహ్మణ్యం, ఆలయ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి జడ్జికి శాలువా కప్పి సత్కరించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అస్వెర్థ నారాయణస్వామి టెంపుల్ దర్శించుకోవడం చాలా ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు

నేడు విజయవాడలో రాయలసీమ సత్యాగ్రహం

తాడిపత్రి : విజయవాడ ధర్నా చౌక్‌లో బుధవారం నిర్వహించనున్న సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. శ్రీబాగ్ ఒడంబడిక జరిగి 85 ఏళ్లైనా అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించాల్సిన తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, వెలిగొండ ప్రాజెక్టులను మూలనపడేసి, ఆ డబ్బులతో హైదరాబాద్‌లో 10 ఏళ్ల ఉండాల్సిన రాజధానిని అమరావతిలో, కేంద్ర ప్రభుత్వం నిర్మించాల్సిన పోలవరంను నెత్తినెత్తుకొని రాష్ట్ర నిధులను మళ్ళించి నిర్మాణం కొనసాగిస్తూ ప్రజలను మభ్య పెట్టడం తగదన్నారు. ఇప్పటికైనా రాయలసీమను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

19న మండల సర్వసభ్య సమావేశం

బ్రహ్మసముద్రం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వెంకటనాయుడు, ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి, మండల కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, అనధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

ఉరవకొండ : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కు దక్కిందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం విడపనకల్లు మండలంలోని కడదరబెంచి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు సంక్షేమ పథకాల అమలుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి హనుమంతు, వైస్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బసన్న, సర్పంచి కురుబ ధనలక్ష్మి, నాయకులు కురుబ దేవరాజు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ రమేష్, రవిరెడ్డి, కరణం. భీంరెడ్డి, గడేకల్లు ఎంపిటిసి ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జోగి రమేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ : జిల్లా పర్యటనకు వచ్చిన గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌ను గురువారం నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలను విన్నవించి ప్రస్తుతం మంజూరైన 26 వేల ఇళ్లతోపాటు మరో 2,500 ఇళ్లు మంజూరు చేయాలని విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు వీరన్న, తదితరులు ఉన్నారు.

క్లాప్ కార్యక్రమానికి సహకరించాలి

గుత్తి : క్లాప్ కార్యక్రమం అమలుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బి.వి.నరసారెడ్డి కోరారు. ఈమేరకు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 17,18వ వార్డుల్లో క్లాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తలను వేరు చేసి మున్సిపల్ చెత్త వాహనానికి అందించాలన్నారు. చెత్తను వేర్వేరు చేయడంతో శానిటేషన్ మెరుగుదల, కంపోస్ట్ ఎరువుల తయారీ వేస్టేజ్ మెటీరియల్ ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ రంగయ్య, కౌన్సిలర్లు మహబూబ్ జాన్, అశ్వ రాముడు, వైసిపి నాయకుడు చిన్న మారెన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి జెఎన్‌టియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వినతి

అనంతపురం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జెఎన్‌టియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మంత్రి జోగి రమేష్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా అలమూరు జగనన్న లేఔట్‌లో తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

17న వాహనాల వేలం

రాయదుర్గం : స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రాయదుర్గం స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వివిధ రకాల వాహనాలను ఈనెల 17న గురువారం స్థానిక సెబ్ కార్యాలయం వద్ద వేలం వేయనున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్స్‌పెక్టర్ హిమబిందు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెబ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనాలనుకునేవారు రూ.5వేలు ధరావతు చెల్లించి పాల్గొనాలని కోరారు.

నేరాలు ఘోరాలు

ఆత్మహత్యకు యత్నించిన ఇద్దరు మృతి

బొమ్మనహాల్ : మండలంలోని ఉంతకల్ గ్రామంలో ఈనెల 11న ఆత్మహత్యకు పాల్పడిన ఒకే కుటుంబ సభ్యులు ముగ్గురిలో ఇద్దరు మంగళవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ కలహాలతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడటంతో వెంటనే బళ్లారిలోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి షేకంబీ (47) కుమారుడు మన్సూర్‌బాషా (27) మంగళవారం మృతిచెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. వీరితోపాటు చికిత్స పొందుతున్న సలీంబాషా పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని చాగల్లు గ్రామంలో పెద్దకోట్ల శ్రీనివాసులురెడ్డి (34) సోమవారం తోటలో సపోటా చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... ఏళ్లు గడుస్తున్నా వివాహం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ మహదేవ తెలిపారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

తాడిపత్రి రూరల్ : రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన రూరల్ పరిధిలోని యల్లనూరు రోడ్డు రైల్వే ట్రాక్‌పై మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల సమాచారం మేరకు.. చల్లవారిపల్లి రైల్వేస్టేషన్ నుంచి యల్లనూరు రోడ్డు రైల్వేగేటు మధ్యలో రైల్వేట్రాక్‌పై గుర్తు లేని వ్యక్తి చనిపోయినట్లు గుర్తించారు. ఘటనా స్థలంలో మృతుడి చిరునామాకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడికి సుమారు 30 సంవత్సరాల వయసు ఉంటుందని, ఆకుపచ్చ కలర్ చొక్కా, బ్రౌన్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు

గుత్తి : మండలంలోని కొత్తపేట గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. హైవే బ్రిడ్జి సమీపంలో రహదారిపై ఆగి ఉన్న ఇచర్ వాహనాన్ని హైదరాబాద్ నుంచి ఐరన్ ఓవర్ లోడుతో వెళ్తున్న లారీ వెనుక వైపున ఢీకొంది. ప్రమాదంలో లారీ డ్రైవర్ మంజునాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ ఆర్. శ్రీనివాసులు పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

షార్ట్ సర్క్యూట్‌తోనే గార్మెంట్స్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం : డీఎస్పీ

గుత్తి : పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామ సమీపంలో ఉన్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్ని ప్రమాదం సంభవించిందని గుంతకల్లు డిఎస్పీ నరసింగప్ప తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుందన్నారు. సమాచారం తెలుసుకున్న పామిడి సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ చాంద్‌బాషా, సిబ్బంది, అగ్నిమాపక అధికారులు వెళ్లి మంటలు అర్పారన్నారు. గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టడంతో ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగిందని, ఫలితంగా కుట్టుమిషన్లు, దుస్తులు, తదితర సామగ్రి కాలిపోయి రూ.50లక్షల నష్టం వాటిల్లిందని యజమాని పెరుమాళ్ల మమతారెడ్డి పామిడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఈనేపథ్యంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి ఫ్యాక్టరీలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించామన్నారు. వాటి ఆధారంగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగినట్లు గుర్తించామన్నారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో గుత్తి సీఐ ఎం.వెంకటరామిరెడ్డి, ఎస్సై ఆర్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని వినతి

అనంతపురం కలెక్టరేట్ : జిల్లాలోని ఐటిఐ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో ఫర్నిచర్‌ను సరఫరా చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, సాగర్, మణిదీప్, విద్యార్థులు రాజు, వీరేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా మండలి నూతన కార్యవర్గం ఏర్పాటు

రాయదుర్గం : పట్టణంలోని స్వకుల సాలి సామాజిక వర్గానికి చెందిన శ్రీ రాజరాజేశ్వరి మహిళా మండలి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సమాజ అధ్యక్షులు ఎస్.వెంకటేశులు, కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలి గౌరవాధ్యక్షులుగా సునంద, అధ్యక్షురాలిగా విమల, ఉపాధ్యక్షురాలిగా చంద్రకళ, కార్యదర్శిగా సరస్వతి, సంయుక్త కార్యదర్శిగా శ్రీదేవి, కోశాధికారిగా భారతితోపాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సమాజ ఉపాధ్యక్షులు సాయిప్రసాద్, విద్యావర్ధక సంఘం అధ్యక్షులు ఆనందరావు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని పిల్లలపల్లి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను ఎపిఒ అప్పస్వామినాయుడు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ప్రతి కూలీకు రోజుకు రూ.257 పడేవిదంగా పని చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు మంజూరు కాకపోతే తన దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మేట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి మంచాల వితరణ



వృద్ధాశ్రమానికి మంచాలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం : అనంతపురం రూరల్ పరిధిలోని చిన్మయినగర్‌లో ఉన్న శ్రీగురు రాఘవేంద్ర వృద్ధాశ్రమానికి ఫ్రెండ్స్ సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఐదు మంచాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు ప్రసాద్ మాట్లాడుతూ చిరు ఉద్యోగులమైన తాము తమకు తోచినంత సాయం అందించాలని ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థను స్థాపించామన్నారు. ఇప్పటికే సమిష్టిగా మిత్రుల సహకారంతో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి తమవంతు సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఇస్మాయిల్, బాబ్జాన్, కార్పెంటర్ వల్లి, మహేష్, విజయ్, ఈశ్వర్, గురు రాఘవేంద్ర, ట్రస్టు నిర్వాహకులు, ఆనంద, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడి మృతికి నివాళి

పుట్లూరు : మండలంలోని కొండుగారికుంట గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతిచెందిన టిడిపి బూత్ కమిటీ కన్వీనర్ వల్లెపు మల్లికార్జున మృతికి టిడిపి నాయకులు మంగళవారం నివాళులర్పించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం రాత్రి అనంతపురంలోని సవేరా ఆసుపత్రిలో మరణించాడు. మృతుడికి భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గరికపాటి సుదర్శననాయుడు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

కుష్టు రోగ నివారణకు ఇంటింటి సర్వే

గార్లదిన్నె : కుష్టు రోగ నివారణలో భాగంగా డిసెంబర్ 5వ తేదీ వరకూ మండలవ్యాప్తంగా ఇంటింటి సర్వే చేయనున్నట్లు మండల వైద్యాధికారి శమింతాజ్, డాక్టర్ గౌతమి తెలిపారు. ఈమేరకు మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త, స్వచ్ఛంద కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించాలన్నారు. ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా వ్యాధి నిర్ధారణ చేసి మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లోక్‌నాథ్, పిహెచ్ఎన్ నాగమ్మ, సూపర్‌వైజర్లు కృష్ణమోహన్, విశ్వనాథయ్య, సూర్యకళ, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.